

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575


www.rajamudranews.com

# అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | బుధవారం | 18.02.2026 | సంపుటి : 3 | సంచిక :17 | పేజీలు : 9 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Wednesday | 18.02.2026 | volume : 3 | Issue : 17 | Pages : 9 | Cost : 2/- |



విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575


## ఏఐ అద్దాలతో మోడీ దర్శనం



ముంబై, ఫిబ్రవరి 17 : భారత్ ఆతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో-2026, సమిట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ సదస్సు జరుగుతోన్న వేళ మన స్టార్టప్ 'సర్వం ఏఐ' చేసిన ప్రకటన వార్తల్లో నిలిచింది. త్వరలో ఏఐ స్మార్ట్ గ్లాసెస్ తీసుకువస్తామని వెల్లడించింది. ఆ అద్దాలు ధరించిన ప్రధాని మోదీ ఫొటో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. కాగా...కృత్రిమ మేధ రంగంపై విస్తృతంగా చర్చించేందుకు, అత్యాధునిక ఆవిష్కరణలపై అవగాహన

-మిగతా 2 లో..




## నాణ్యమైన విద్యాసంస్థలకు నెలవు

# హైదరాబాద్

**జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు**

**రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం**

**బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సిఎం రేవంత్**

హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు.హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరా ల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 17 : కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి


-మిగతా 2 లో..

## రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి.. ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం.. నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్

కొత్త మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ

మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ వెల్లడి



## వ్యక్తి గురించి తెలుసుకోకుండా మోసపోతే ఎలా

**పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు**

**కేసు విచారణ సందర్భంగా సుప్రీం హితోక్తులు**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 : నేటి కాలంలో సోషల్ మీడియా, మ్యాట్రిమోనీ సైట్ల ద్వారా పరిచయాలు పెరిగి మోసపోతున్న ఘటనలు ఎక్కువవుతున్న నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వివాహానికి ముందు ఏర్పరచుకునే శారీరక సంబంధాల విషయంలో యువత అత్యంత

-మిగతా 2 లో..



## మట్టిలో మాణిక్యాల కోసమే సీఎం కప్

**తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

హైదరాబాద్, ఫిబ్రవరి 17 : తెలంగాణ గ్రామిణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు ఇష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్

-మిగతా 2 లో..



## జెఇఇ మెయిన్ పరీక్షలో 5గురు విద్యార్థులకు 100పర్సెంటైల్

**జెఇఇ మెయిన్ పరీక్షలో మెరిసిన బీసీ విద్యార్థులు**

**పరీక్ష కు హాజరైన 318 మంది విద్యార్థులు**

**80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించిన 28మంది విద్యార్థులు**

**అభినందించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

02

## హ్యాపీ బర్త్‌డే కేసీఆర్

**తెలంగాణ భవన్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు**

**తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల**

**72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు**

**కేసీఆర్ మళ్లీ సిఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని**

**ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత అన్న కేటీఆర్**



హైదరాబాద్, ఫిబ్రవరి 17 : బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు

-మిగతా 2 లో..



### నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 115 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 142 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 206 (కిలో) |
| స్కిన్ లెస్ | 234 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹74

## 7 సీట్లు మాత్రమే గెలిచినా వరించిన విజయం

**లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్**

**చైర్మన్‌గా శ్రవణ్ కుమార్ ఎన్నిక**

**తొర్రూరు చేజారడంతో ఎర్రబల్లి కన్నీరు**

02



## కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

**ఇంటర్నెట్ వాడడానికి నిషేధం**

**కోర్టుక పాస్ పోర్టు సరెండర్**

**విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు**



హైదరాబాద్, ఫిబ్రవరి 17 : టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనల తో కూడి ఉండటం

-మిగతా 2 లో..



## మార్చి చివరి నాటికి లబ్ధిదారుల ఎంపిక

**క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు**

**అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం**

**యుద్ధప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక**

**ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ**

**నెలాఖులోగా ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు**

**హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష**

హైదరాబాద్, ఫిబ్రవరి 17 : హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి

-మిగతా 2 లో..

# కృత్రిమ మేధ కళ్లద్దాలు

(మొదటిపేజీ తరువాయి)

కల్పించే లక్ష్యంతో భారత్‌లో ఏఐ సమిట్ జరుగుతోంది. ఏఐ ప్రయాణంలో భారత్ ముందు వరుసలో నిలిచిందని, దాని పురోగతి.. లక్ష్యం, బాధ్యతలను ప్రతిబింబిస్తుందని ఇప్పటికే మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే. బెంగళూరు కేంద్రంగా 2023లో వివేక్ రాఘవన్, ప్రత్యూష్ కుమార్ ఈ సర్వం ఏఐని స్థాపించారు. గ్లాసెస్ గురించి ప్రత్యూష్ ఒక వీడియోను షేర్ చేశారు. ఆ గ్లాసెస్‌కు 'సర్వం కేజ్' అని పేరుపెట్టారు. ఆ తర్వాత మోదీ ఆ అద్దాలను ధరించిన ఫొటోను షేర్ చేశారు. 'వాటిని ధరించిన మొదటి వ్యక్తి ఎవరో తెలుసా..? ప్రధానమంత్రి' అని ప్రత్యూష్ తన పోస్టులో రాసుకొచ్చారు. అది ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో దిగిన చిత్రంగా తెలుస్తోంది. సర్వం కేజ్ కళ్లద్దాలను భారత్‌లోనే అభివృద్ధి చేశామని కుమార్ వెల్లడించారు. ఇది తొలి స్వదేశీ ఏఐ హార్డ్‌వేర్ అని పేర్కొన్నారు. 'ఇది యూజర్ రియల్ వరల్డ్‌లో చూసేవాటిని గమనిస్తుంది.. అర్థం చేసుకుంటుంది.. ప్రతిస్పందిస్తుంది.. క్యాప్చర్ చేస్తుంది' అని వాటి పనితీరు గురించి వివరించారు. త్వరలో వాటికి చాట్ ఫీచర్‌ను కూడా తీసువస్తామని చెప్పారు. ఏఐ గ్లాసెస్‌ను తమ అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేసుకోవచ్చు. మేలో ఈ ప్రొడక్ట్ మార్కెట్‌లోకి రానుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ స్మార్ట్ గ్లాసెస్ పై ఆసక్తి పెరుగుతోంది. మెటా ఇప్పటికే 'రేబ్యాన్ మెటా' పేరిట గ్లాసెస్‌ను లాంచ్ చేసింది. 2025లో 7మిలియన్ల గ్లాసెస్‌ను విక్రయించింది. త్వరలో యాపిల్ సంస్థ కూడా ఈ తరహా గ్లాసెస్‌ను తీసుకురానుంది. భారత వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఏఐ నమూనాలపై పనిచేస్తోన్న సంస్థల్లో సర్వం కూడా ఒకటి. ఈ సంస్థ ఇప్పటికే సర్వం అక్షర్ , సర్వం స్టూడియో సారస్ వీ3 ని తీసుకువచ్చింది.



# పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

అప్రమత్తంగా ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ఒక వ్యక్తి గురించి పూర్తిగా తెలియకుండా లైంగిక సంబంధంలోకి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ధర్మాసనం, పెళ్లికి ముందు ఎవరినీ సులభంగా నమ్మకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలు చేయడానికి కారణమైన కేసు వివరాల్లోకి వెళితే.. 2022లో ఒక మ్యాట్రిమోనీ సైట్ ద్వారా ఒక యువతికి ఓ యువకుడు పరిచయమయ్యాడు. తాను పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి, పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడు. అయితే, సదరు యువకుడికి అప్పటికే రెండు పెళ్లిళ్లు అయ్యాయని బాధితురాలికి ఆలస్యంగా తెలిసింది. దీనిపై ఆమె నిలదీయగా, తమకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను బయటపెడతానని అతడు బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతనిపై అత్యాచారం కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ఒకరి గురించి పూర్తి సమాచారం లేకుండా అంతటి సాన్నిహిత్యం ఏర్పరచుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. పెళ్లి పేరుతో జరిగే ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది.



# లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

మహబూబాబాద్, ఫిబ్రవరి 17 : ఉత్కంఠకు తెరదించుతూ తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఛైర్మన్ పదవి కోసం జరిగిన హోరాహోరీ పోరులో చివరకు అదృష్టం కాంగ్రెస్ అభ్యర్థిని వరించింది. ఛైర్మన్ ఎన్నిక పక్రియలో ఇరు వర్గాల బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారులు 'లక్కీ డ్రా' పద్ధతిని అనుసరించారు. ఈ డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి, రెండో వార్డు సభ్యుడు శ్రవణ్ కుమార్ విజేతగా నిలిచారు. దీంతో ఎన్నికల అధికారి ఆయన పేరును అధికారికంగా ప్రకటించి పత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీని దక్కించుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటుండగా, బీఆర్ఎస్ క్యాంప్‌లో విషాదం నెలకొంది. తొర్రూర్‌లో మొత్తం 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 గెలుచుకోగా.. ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి, ఎంపీ కడియం కావ్యల ఎక్స్‌అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ సంఖ్య 9కి పెరిగింది. రెండు పార్టీల బలాలు సమానం కావడంతో అధికారులు లాటరీ ద్వారా ఛైర్మన్‌ను నిర్ణయించారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్‌అఫీషియో ఓటు చెల్లదంటూ బీఆర్ఎస్ శ్రేణులతో ఆందోళనకు దిగిన దయాకర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను నర్సింహులుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు.అయితే, తన రాజకీయ కంచుకోటగా భావించే తొర్రూరు మున్సిపాలిటీ చేజారిపోవడంతో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి లోనై మీడియా ముందే కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూరులో బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తల కష్టాన్ని తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రాణాలకు తెగించి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేను ఇప్పుడు ఏం సమాధానం చెప్పాలని అంటూ ఆయన కంటతడి పెట్టారు. నాయకులు కేసీఆర్ అంటే ప్రజల్లో ఎంత అభిమానం ఉన్నా, అధికార పార్టీ సాగిస్తున్న అరాచకాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల వ్యవహారశైలిని ఎర్రబెల్లి తీవ్రంగా తప్పుబట్టారు. పోలీసులు కూడా అధికార పార్టీకి తొత్తులుగా మారి పనిచేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రస్తుతం జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే దీనికి ముగింపు పడుతుందని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంగా 'జై తెలంగాణ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

(మొదటిపేజీ తరువాయి)

బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఎఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు.ఇక్కడ పెట్టుబడులు పెట్టండి,మీ ఉఅఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఎఐ ఎ÷-లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.



# కేసీఆర్ జన్మదిన వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి ౸÷టెర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల



జాతి'గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్య్రం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతు న్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళ తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

(మొదటిపేజీ తరువాయి)

లబ్దిదారుల ఎంపిక పక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడు తున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చాలాచోట్ల బోగస్ లబ్దిదారులు కూడా ఉన్నారని అధికారులు మంత్రులకు వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా ,నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా, వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి 10 అంతస్థుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ఆలోచన చే?స్తున్నామని ,వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముగ్గురు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో వారి వారి ప్రాంతాలలో స్థలాలను గుర్తించి ఎన్ని ఇండ్లు నిర్మించవచ్చు, ఎంతమంది లబ్దిదారులు ఉన్నారు వంటి వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేస్తున్నామని జేఎన్ఎన్‌యూ ఆర్ ఎం పథకంలో నిర్మించిన ఇండ్లు శిధిలావస్థకు చేరాయని వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ఆలోచన చేస్తున్నామన్నారు. మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఇండ్ల స్థలాలు ఉన్న 28వేల మంది లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మార్చి చివరినాటికి లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు లబ్దిదారులను గుర్తించి ఆ లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అంతకుముందు ఖర్చుచేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. చాలా చోట్ల ఇండ్లు తీసుకొని అక్కడ నివాసం లేని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని , అలాగే బోగస్ లబ్దిదారులను కూడా గుర్తించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్నఅర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. 2 బిహెచ్‌కే నివాస ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ మీటర్లను లబ్దిదారుల పేర్లకు బదిలీ చేయాలని అలాగే 2బిహెచ్‌కే కాలనీల్లో తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలు, ఎస్టీపీలు, మరియు యూజీడీల వ్యవస్థ హైదరాబాద్ వాటర్ బోర్డు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఓర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ ఆర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ పరిధిలో మధ్యతరగతి ప్రజల కోసం గతంలో కెపిహెచ్‌బిలో నిర్మించిన మాదిరిగానే ఇండ్లను నిర్మిస్తామని ఇందుకు నాలుగు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.



# తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

(మొదటిపేజీ తరువాయి)

శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు.క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. 44 క్రీడాంశాలు 12 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఈ క్రీడలనుంచి మంచి ఛాంపియన్లు వృద్ధిలోకి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్ పరీక్షలో మెరిసిన బీసీ విద్యార్థులు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 :దేశవ్యాప్తంగా మొదటి విడతలో జరిగిన జెఈఈ మెయిన్ ప్రవేశ పరీక్షలో బీసీ గురుకుల ఇంటర్ విద్యార్థులు 318 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో ఐదుగురు విద్యార్థులు 90 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారు. మరో 28మంది విద్యార్థులు 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారు. బాలికల విభాగంలో ఏ. నిత్య (92.19) , సిహెచ్ గాయత్రి ( 91.50), ఎం. సహస్ర ( 87.69), పి. చరిత(86.20), ఎం. స్నేహ(85.09) పర్సంటైల్ సాధించారు. బాలుర విభాగంలో ఎం. నరేందర్(91.58), ఆర్ . కౌశిక్ (91.25), బి.మల్లేష్( 90.50), బి.హరీష్ (89.19), డి.రోహన్(88.05) పర్సంటైల్ సాధించారు. గతంలో రెండు సీఓఈ లలో విద్యార్థులకు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇస్తుండగా తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పది సీఓఈ లను ఏర్పాటు చేయడమే కాకుండా లాంగ్ టర్మ్ కోచింగ్ కూడా ఇస్తున్నదని ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులు అధిక సంఖ్యలో పోటీ పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించారని, రానున్న రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆకాంక్షించారు. అత్యుత్తమ ప్రతిభను చూపిన విద్యార్థినీ, విద్యార్థులను, బోధనా సిబ్బందిని మంత్రి , బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఈ. శ్రీధర్ , ఐఏఎస్, ఎంజెపి సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐఎఫ్ఎస్ అభినందించారు.

# కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

(మొదటిపేజీ తరువాయి)

గమనార్హం. గత కొంతకాలంగా సాగుతున్న విచారణ అనంతరం, ఆయనకు ఉపశమనం కలిగిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కోర్టు పలు ఆంక్షలు విధించింది.ప్రధానంగా రవి ఇంటర్నెట్ వినియోగంపై కోర్టు పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించింది. ఆయన ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే కేవలం పోలీసుల ముందస్తు అనుమతితో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. దీనితో పాటు నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా కట్టడి చేస్తూ, ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడదని ఆదేశించింది. భద్రతా చర్యల్లో భాగంగా రవి తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో డిపాజిట్ చేయాలని న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని చేకూర్చారనే ఆరోపణలపై రవి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, ఆయన మళ్లీ వెబ్‌సైట్ నిర్వహణ లేదా పైరసీ పనులు చేపట్టకుండా ఉండేందుకే కోర్టు ఇంటర్నెట్‌పై ఇటువంటి అరుదైన , కఠినమైన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

# రోడ్లు శుభ్రం లేకపోతే
# అధికారులపై చర్యలు

- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి
- ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం
- నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్
- కొత్త మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 :** రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడ్వటైజింగ్ బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వటైజింగ్ బోర్డులు కేటాయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అడ్వటైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని అధికారులకు సూచించారు. అనధికార అడ్వటైజింగ్ బోర్డులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి దీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ ఉండాలన్నారు. జంక్షన్‌ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

జీహెచ్ఎంసీ విభజన విషయంలో తలెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్‌రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ల
# ఎన్నికలో అక్రమాలు

### ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ ఫిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దౌర్జన్యాలపై మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్ల దౌర్జన్యం, ఇబ్రహీంపట్నం ఎన్నిక స్టే అంశం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..116 మున్సిపాలిటీ ,7 కార్పొరేషన్లలో ఎన్నికలు జరిగాయి. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేసి, దాడులు చేశారని మండిపడ్డారు. ఎన్నికలు సజావుగా జరగలేదు. ఇవాళ చైర్మన్ ఎన్నికలో సైతం దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. జనగామలో మహిళా కౌన్సిలర్ చేయి పట్టి లాగారు. వాళ్లకు అనుకూలంగా ఉంటే అనౌన్స్ చేస్తున్నారు. లేదంటే దాడులు, వాయిదాలు వేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సంఘం పనితీరు నామ్ కే వాస్తేగా ఉంది. ఇబ్రహీంపట్నంలో ఎన్నిక అయ్యాక కోర్టు స్టే అని ఆపారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. 30 మున్సిపాలిటీ లో హంగ్ వచ్చినా ఇష్టాను సారంగా ప్రవర్తించారు. గవర్నమెంట్ సంస్థలా గా ఎన్నికల సంఘం మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.



# 101 కిలోల గంజాయి స్వాధీనం

### ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 :** శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని కొల్లూరులో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నామని శేర్లింగంపల్లి డిసిపి సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. అక్రమంగా గంజాయిని నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను కొల్లూరు పోలీసులు, మాదాపూర్ ఎస్ఓటీ సిబ్బంది సంయుక్తంగా అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బస్వ జగన్నాథం (37), పల్లపు లక్ష్మీనారాయణ (52) అనే వ్యక్తులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి వ్యాపారానికి అలవాటు పడ్డారన్నారు. ఒడిశాకు చెందిన రాజు అనే వ్యక్తి నుంచి సుమారు 101.7 కిలోల గంజాయిని తెప్పించి, తెల్లాపూర్ పరిధిలోని శిల్పా వెంచర్ సమీపంలో కార్మికుల క్యాంపుల వద్ద విక్రయించేందుకు నిల్వ చేశారని పేర్కొన్నారు. ఖచ్చితమైన సమాచారం అందుకున్న పోలీసులు మెరుపు దాడి నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 25.72 లక్షల విలువైన గంజాయితో పాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన ప్రధాన నిందితుడు రాజు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని డీసీపీ పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన కొల్లూరు సీఐ గణేలిష్ పటేల్, ఎస్ఓటీ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు అందజేస్తామని ప్రకటించారు. గంజాయి లేదా మాదకద్రవ్యాల సరఫరాపై సమాచారం ఉంటే డయల్ 100 లేదా సైబరాబాద్ ఎన్‌డీపీఎస్ సెల్ వాట్సాప్ నంబర్ 9490617444కు ఫిర్యాదు చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

# ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్'గా హైదరాబాద్

- లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా 5 లక్షల మందికి ఉద్యోగాలు
- ప్రపంచంలోని టాప్ 3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా తెలంగాణ
- 'బయో ఏషియా 2026' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




**హైదరాబాద్, ఫిబ్రవరి 17 :** ఫార్మా రాజధానిగా పేరొందిన హైదరాబాద్ ను 'ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్' గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. 2030 నాటికి లైఫ్ సైన్సెస్ రంగంలో 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి... కొత్తగా 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ దశాబ్దం చివరి నాటికి ప్రపంచంలోని టాప్ 3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో రాష్ట్రాన్ని ఒకటిగా నిలిపేందుకే 'తెలంగాణ నెక్స్ట్ - జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ(2026- 2030)' రూపొందించామని మంగళవారం హెచ్ఐసీసీలో నిర్వహించిన 'బయో ఏషియా 2026' సదస్సు ఆయన వివరించారు. ఇప్పటి వరకు లైఫ్ సైన్సెస్ రంగంలో సప్లై కోసం మాత్రమే మన వైపు చూసిన ప్రపంచం ఇప్పుడు ప్రస్తుతం ఈ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాల కోసం చూస్తోందన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చు కునేలా తెలంగాణను అన్ని రకాలుగా సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఎంఆర్ఎన్ఏ(పఖీఔం), జీన్ ఎడిటింగ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ వంటి అత్యాధునిక రంగాల్లో 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా ఇక్కడి యువతను తయారు చేస్తున్నామన్నారు. గ్లోబల్ హబ్‌ల సరసన నిలిచిన ఏకైక భారతీయ నగరం హైదరాబాద్ అని అన్నారు. అందుకే... కేవలం ఉత్పత్తి చేయడమే కాకుండా, నేటి అవసరాలకు అనుగుణంగా కొత్త ఔషధాలను కనుగొనే కేంద్రంగానూ హైదరాబాద్ ను తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. అలాగే... గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్ గానూ మార్చేందుకు ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, ఆటోమేషన్ ఇన్ బయోలాజిక్స్ మాన్యుఫాక్చరింగ్, డేటా ఆధారిత ప్రెసిషన్ మెడిసిన్ , కంప్యూషనల్ బయాలజీ, బయో మాన్యుఫాక్చరింగ్ 4.నీ తదితర రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు.

## నేటి నుంచి 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడలు

### సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 :** సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ ఆతిథ్యమిస్తున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ తెలిపారు. ఫిబ్రవరి 18న సైబరాబాద్ కార్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. గచ్చిబౌలి స్టేడియం, దుర్గం చెరువు, ఎల్‌బి స్టేడియం, సైబరాబాద్ షూటింగ్ రేంజ్‌లలో వివిధ క్రీడా పోటీలు జరుగనున్నాయి. ఫిబ్రవరి 20న క్రీడాకారులందరితో కలిసి నిర్వహించే 'బడా ఖానా', సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. ఈ క్రీడలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించి, వసతి, భోజనం, రవాణా, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3 కమిషనరేట్లు, 7 పోలీస్ జోన్లు, అలాగే గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఇంటెలిజెన్స్, రైల్వే పోలీస్, టీఎస్ఎస్పీ బెటాలియన్లు తదితర ప్రత్యేక విభాగాల నుంచి మొత్తం 2,532 మంది క్రీడాకారులు?? ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. వీరిలో 1,933 మంది పురుషులు, 599 మంది మహిళా సిబ్బంది ఉన్నారు.ఈ రాష్ట్ర స్థాయి క్రీడల్లో మొత్తం 31 రకాల పోటీలు నిర్వహించనున్నారు. ఈ క్రీడల్లో అ÷-లథెటిక్స్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, హాకీ, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, బాక్సింగ్, జుడో, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, షూటింగ్, బ్యాడ్మింటన్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, క్రాస్ కంట్రీ, యోగా, ఆర్చరీ, సెపక్ తక్రా, సైక్లింగ్, ఫెన్సింగ్, మల్లఖాంబ్, పెన్కాక్ సిలాట్, తైక్వాండో, వుషు మరియు ట్రయాథ్లాన్ వంటి మొత్తం 31 రకాల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు వసతి, భోజనం, రవాణా, వైద్య సదుపాయాలు పకడ్బందీగా కల్పించామని, ఈ క్రీడలు పోలీసు సిబ్బందిలో ఐక్యతను పెంపొందించడంతో పాటు వృత్తి ఒత్తిడికి ఉపశమనం కలిగిస్తాయని సీపీ పేర్కొన్నారు.క్రీడాకారుల సౌకర్యార్థం తెలంగాణ పోలీస్ అకాడమీ లోని బ్లాకుల్లో 806 పడకలతో వసతి కల్పించారు. అధికారుల హోదాను అనుసరించి ప్రత్యేక వసతి బ్లాకులు కేటాయించడమే కాకుండా, పౌష్టికాహారం అందించేలా మెనూను స్వయంగా పర్యవేక్షిస్తున్నామని సీపీ పేర్కొన్నారు. క్రీడల నిర్వహణ కోసం నియమించిన నోడల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, క్రీడాకారుల రవాణా, భోజనం మరియు వైద్య సదుపాయాల విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సీపీ ఆదేశించారు. ఈ క్రీడలు పోలీసు సిబ్బందిలో ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు వృత్తిపరమైన ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తాయని ఆయన తెలిపారు.

## నేడుహైదరాబాద్‌కు 3వ దమ్మ యాత్ర

### స్వాగతం పలకనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్,ఫిబ్రవరి17 :** లోక కల్యాణం, ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ థాయిలాండ్, భారతదేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు చేపట్టిన చారిత్రాత్మక '3వ దమ్మ పాదయాత్ర' బుధవారం (ఫిబ్రవరి 18న) మధ్యాహ్నం 1:00 గంటలకు నగరంలోని ఐమ్యాక్స్ పక్కన గల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోనుంది. ఈ పవిత్ర దమ్మ యాత్రకు పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు స్వాగతం పలకనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రముఖులు పాల్గొంటారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం, భిక్షువులు హుస్సేన్ సాగర్ లోని చారిత్రాత్మక బుద్ధ విగ్రహాన్ని దర్శించుకుంటారు. ÷ాయ్‌లాండ్‌కు చెందిన ప్రా సోంగ్‌శాక్ కోవిదో నేతృత్వంలో, గగన్ మాలిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ యాత్ర నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 18 సాయంత్రం పాదయాత్ర మహబోధి బుద్ధ విహార్‌కు చేరుకోనుంది, భిక్షువులు ఫిబ్రవరి 19 వరకు అక్కడే విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం ఉప్పల్, ఇబ్రహీంపట్నం, కొండమల్లేపల్లి మీదుగా ప్రయాణించి మార్చి 1న బుద్ధవనం వద్దకు యాత్ర చేరుకోనుంది.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు స్నేహితుల దుర్మరణం

**పాడేరు, ఫిబ్రవరి 17 :** జాతరకు వెళ్లి తిరిగివస్తుండగా జరిగిన ప్రమాదం ముగ్గురు స్నేహితులను బలి తీసుకుంది. ఈ ఘటన వంతలగుమ్మి సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గెమ్మలి రమేశ్ (22), సిదరి శ్రీధర్ పౌలు (17), రేగం సూర్యప్రకాష్(21) ముగ్గురు స్నేహితులు. శివరాత్రి సందర్భంగా హుకుంపేట మండలంలో జరిగిన మత్స్యగుండం జాతరకు వెళ్లారు. అనంతరం తిరిగి తమ స్వగ్రామాలకు వస్తుండగా వంతలగుమ్మి సమీపంలోని మలుపు వద్ద వీరి ద్విచక్రవాహనం వేగంగా వస్తూ రెండు విద్యుత్ స్తంభాల మధ్యలోనుంచి వెళ్లి ఓ ఇంటి గోడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఘటనా స్థలంలోనే ఇద్దరు చనిపోగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు . ఈ ప్రమాదంపై పాడేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం

- ఇప్పటికే హైదరాబాద్‌లో ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు
- బయో ఏషియా సదస్సులో విదేశీ ప్రతినిధులతో సిఎం చర్చలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 :** హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులు, కంపెనీలు పెట్టాలని యోచించే గ్లోబల్ ఇన్వెస్టర్లకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ మహానగరంలో ఇప్పటికే ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్)లను ఏర్పాటు చేశాయని గుర్తు చేశారు. ఇదే విషయమై మరింత లోతుగా దృష్టి సారించడానికి, గ్లోబల్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు ఇన్నోవేషన్ సెంటర్‌లను సులభతరం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఫ్యూచర్ సిటీలో జిసిసిల కోసం ఒక ప్రత్యేక జోన్‌ను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బయో ఏషియా సదస్సు-2026 జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్... లైఫ్ సైన్సెస్ రంగంలో గ్లోబల్ కంపెనీల ప్రతినిధులు, ఎగ్జిక్యూటివ్‌లతో భేటీ అయ్యారు.ఫ్రాన్స్ లో తన ప్రపంచ ప్రధాన కార్యాలయంతో సనోఫీ నుండి విడిపోయిన గ్లోబల్ కన్స్యూమర్ హెల్త్‌కేర్ కంపెనీ అయిన ఒపెల్లా హెల్త్‌కేర్, దాని జిసిసి కార్యకలాపాలను 42,000 చదరపు అడుగుల సౌకర్యంతో విస్తరిస్తోంది. వచ్చే ఏడాదిలోపు 500 ఉద్యోగాలను ఈ కంపెనీలను సృష్టించనుంది. జీపీఎఫ్ఏ ఇండోనేషియా విభాగమైన వాక్సిండో యానిమల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్, జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక బీఎస్ఎల్-3 వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం కోళ్లు, పశువులు, స్వైన్. ఆక్వాకల్చర్ కోసం వ్యాక్సిన్‌లను ఉత్పత్తి చేయడంపై దృష్టి పెడుతుంది. ఎఐ, డేటా సైన్స్ కంపెనీగా పేరొందిన ట్రెడెన్స్ ఐఎన్సీ, ఏఐ-ఆధారిత హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ పై కీలక సేవలు అందించిన సంస్థ, తన హైదరాబాద్ కార్యకలాపాలను నిర్వహించాలని ప్రకటించింది. ఈ కేంద్రం సుమారు 18,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండగా, దీనిలో ప్రపంచ స్థాయి కార్యకలాపాలను నిర్వహించ తలపెడుతున్నది. దీంతో ఏఐ ఆధారిత హెల్త్ కేర్ రంగంలో మరింత అత్యాధునికత రానుంది. భారతదేశ లైఫ్ సైన్సెస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆర్ఎక్స్ ప్రొపె÷-లలెంట్ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారీ స్థాయిలో ఫార్మాట్ లైఫ్ సైన్సెస్ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 12 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న 1 మిలియన్ చదరపు అడుగుల అడ్వాన్స్డ్ ల్యాబ్, మౌలిక సదుపాయాలను కలిగి ఉంటుంది. ఇది రాబోయే ఆరు సంవత్సరాలలో మరింత విస్తృతం కానున్నదని మీటింగులో చర్చకు వచ్చింది.



## 20న గచ్చిబౌలి స్టేడియంలో
# సీఎం కప్-2026

### ప్రారంభ కార్యక్రమానికి సీఎం రేవంత్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 :** ఫిబ్రవరి 20న గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభంకానున్న సీఎం కప్-2026 కార్యక్రమానికి హాజరుకావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివాసేనరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఓఆ సోనిబాలాదేవి లు ఆహ్వానించారు. ÷లంగాణలోని పల్లె నుంచి పట్నం వరకు విద్యార్థులు, యువతీ,యువకుల్లో దాగి క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మొత్తం 44 రకాల క్రీడలను సీఎం కప్‌లో భాగంగా పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కీడలల్లో పాల్గొనడం వల్ల పోటీతత్వంతో శారీరక ధృఢత్వం మెరుగుపడుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. సీఎం కప్‌ను పాఠశాల విద్యనుంచి యూనివర్శిటీ స్థాయి విద్యార్థుల వరకు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు.

## 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

### కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది.

# వన్యప్రాణులను కాపాడుకుందాం!



**ఇటీవల పెద్దపులుల జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవిపందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తున్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరాలు ఇంతకు మించి దారుణాలు ఎదదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి.**


ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం? మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది. వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా అధికారులకు తెలియజేసే ప్రయత్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి.

అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం?అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవ-నరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు.

మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పుడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.

# వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్

- పది మున్సిపాలిటీల్లో హస్తం హవా
- అన్నింటా కాంగ్రెస్ ఛైర్మన్ల ఎన్నిక



**వరంగల్, ఫిబ్రవరి 17 :** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొత్తం 12 మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. ఆ జాబితాలోని 10 మున్సిపాలిటీలలో ఆ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చింది. ఇక హంగ్ ఏర్పడిన తొర్రూర్, జనగామ మున్సిపాలిటీలు లక్కీ డ్రా ద్వారా చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. తొర్రూరు, జనగామలో సోమవారం పరస్పర విమర్శలు, ఆరోపణల మధ్య ఉద్రిక్తత నెలకొంది. అయితే అనూహ్యంగా ఇక్కడ ఎన్నికను వాయిదా వేశారు. దీంతో మంగళవారం తిరిగి ఎన్నికల నిర్వహించారు. జనగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా బాలామణి (కాంగ్రెస్), వైస్ చైర్మన్: పర్వతాలు (బీఆర్ఎస్) ఎన్నికయ్యారు. తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్: తూనం శ్రవణ్ (కాంగ్రెస్)వైస్ చైర్ పర్సన్: రజిని ఎన్నికయ్యారు. డోర్నకల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్: కుండేటి రాజకుమారి వైస్ చైర్మన్: లావణ్య ఎన్నికయ్యారు. భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్: బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్: శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఇదిలావుంటే తొర్రూరు మున్సిపాలిటీ పీఠం బీఆర్ఎస్‌కు దక్కకుండా ఉండాలని కాంగ్రెస్ నీచ రాజకీయాలకు పాల్పడిందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో చైర్మన్ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించు కునేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నిందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు వెళ్లకుండా ఇంచార్జిలు మధుసూదనాచారి, సత్యవతి రాథోడ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. తొర్రూరు వెళ్లకుండా మహబూబాబాద్‌లోనే సత్యవతి రాథోడ్‌ను హౌస్ అరెస్టు చేశారు. ఇక మధుసూదనచారిని హన్మకొండ శాంతినికేతన్ అపార్ట్‌మెంట్‌లో సుబేదారి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా సోమవారం నాడు ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. నిన్న ఉదయం 10 గంటలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొమ్మిది మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి తొర్రూరుకు చేరుకున్నారు. అయితే, అన్నారం రోడ్డు వద్ద ఆయనను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, బీఆర్ఎస్ కార్యకర్తలు అభ్యంతరం తెలుపడంతో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. మరోవైపు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఆమె అత్త ఝాన్సీరెడ్డి మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగారు. మాజీ మంత్రి దయాకర్‌రావును అడ్డుకోవడమేంటని ఆగ్రహం వ్యక్తంచేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకునే క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. ఒకే ఓటును రెండుచోట్ల వినియోగించొద్దని అంటూ ఖమ్మం -వరంగల్ జాతీయ రహదారిపై కారుకు అడ్డంగా బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్ లాఠీచార్జ్ చేసి కార్యకర్తలను చెదరగొట్టి, ఎంపీని అనుమతించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో దయాకర్‌రావు పీఏ భాసర్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దురుసుగా ప్రవర్తించి దాడికి పాల్పడ్డారు. పోలీసులు వెంటనే జోక్యం చేసుకొని ఆయనను రక్షించారు. విషయం తెలుసుకున్న దయాకర్‌రావు మున్సిపల్ కార్యాలయం సమీపంలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. తన 45 ఏండ్ల రాజకీయ జీవితంలో ఇంత నీచమైన రాజకీయాలు ఎప్పుడూ చూడలేదని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నా పోలీసులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు.

# గంజాయితో మహాశివుడికి అపచారం

- దుండగుల దుందుడుకు చర్యలపై సిపి ఆగ్రహం
- తక్షణ చర్యలకు సజ్జన్నార్ ఆదేశం



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 :** శివరాత్రి పర్వదినం వేళ గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. దేవాలయం వద్ద శివునికి గంజాయిని ప్రసాదంగా సమర్పించబోయారు కొందరు ప్రబుద్ధులు. అంతేకాదు.. దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. సదరు వ్యక్తుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని నేరుగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై సీరియస్‌గా స్పందించిన సీపీ సజ్జనార్.. వీడియోలోని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు గంజాయి బ్యాచ్‌ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని శంషాబాద్ ధర్మగిరి దేవాలయం వద్ద మహా శివునికి గంజాయిని ప్రసాదంగా పెడుతున్నామంటూ కొందరు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడికి అందరూ కొబ్బరికాయ కొడితే.. తాము ప్రత్యేకంగా గంజాయి పెడుతున్నామంటూ వీడియోలో వివరించారు. దీనిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు.. నగర సీపీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో వీడియోను పరిశీలించి.. సదరు యువకులు బడంగ్‌పేట్‌కు చెందిన చరణ్‌తోపాటు అతడి స్నేహితులుగా పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ తరహా రీల్స్ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యువకులను నగర సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

# మేకలపై చిరుత దాడి

**అనంతపురం, ఫిబ్రవరి 17 :** గుడిబండ మండలంలోని చిగతుర్పి గ్రామంలో లింగప్పకు చెందిన రెండు మేకలు చిరుతదాడిలో మృతిచెందాయి. బాధితుడు లింగప్ప ఇంటివద్ద కట్టేసిన మేకలపై ఆదివారం రాత్రి చిరుత దాడి చేసి చంపింది. దీంతో రూ.20వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకుని మేకల కళేబరాలను పరిశీలించారు. అనంతరం పశువైద్యాధికారులతో పోస్ట్‌మార్టం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# హర్యానా నిట్‌లో తెలంగాణ విద్యార్థి మృతి

## ఉరేసుకుని మృతి చెందినట్లు అనుమానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 :** హర్యానాలోని కురుక్షేత్రలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో తెలంగాణకు చెందిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లాకు చెందిన అంగోత్ శివ (19) నిట్ కురుక్షేత్రలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం మధ్యాహ్నం హాస్టల్ గదికి వెళ్లిన శివ.. భోజనానికి రాకపోవడంతో తోటి విద్యార్థులు గదికి వెళ్లి చూశారు. ఈ క్రమంలో, శివ.. సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉన్నట్లు సమాచారం. కళాశాల యాజమాన్యం దీనిని ఆత్మహత్యగా అనుమానిస్తోంది. విద్యార్థి మృతదేహాన్ని నిట్ సివిల్ హాస్పిటల్‌కు తరలించారు. అయితే, శివ మృతిపై కుటుంబ సభ్యులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిట్ కురుక్షేత్ర క్యాంపస్ ముందు కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. కనీసం ఆస్పత్రి లోపలికి కూడా సిబ్బంది అనుమతించని పరిస్థితి. తమ కుమారుడి మృతిపట్ల కాలేజీ యాజమాన్యం సరిగా స్పందించకపోవడంపై శివ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు



# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 :** వివాహాది శుభకార్యాల సీజన్ మొదలైన వేళ బంగారం ధరలు స్వల్పంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాల ప్రభావంతో తెలుగు రాష్టాల్లో బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధరపై ఏకంగా రూ.1,530 తగ్గి రూ.1,54,910 వద్ద కొనసాగుతోంది. గడచిన రెండు రోజుల్లో రూ.2,840 మేర ధర తగ్గడం విశేషం. ఇక అభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గి రూ.1,42,000కు చేరింది. బంగారంతో పాటే వెండి ధర కూడా భారీగా పతనమై కేజీ ధర రూ.2,65,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 5 వేల డాలర్ల మార్కు నుంచి 4,930 డాలర్ల స్థాయికి పడిపోవడంతో దేశీయంగా కూడా ధరలు దిగొచ్చాయి. దానికి తోడు డాలర్ విలువలో మార్పులు కూడా బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి.

# క్యాతన్‌పల్లిలో స్వల్ప ఉద్రిక్తత

## బిఆర్ఎస్, కాంగ్రెస్ బాహాబాహీ

## పోలీసుల లాఠీఛార్జ్.. పలువురికి గాయాలు

**మంచిర్యాల, ఫిబ్రవరి 17 :** మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో ఉద్రిక్తత నెలకొంది. క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయానికి బీఆర్ఎస్, సీపీఐ అభ్యర్థులు భారీ బందోబస్తుతో చేరుకున్నారు. ఎంపీ వంశీకృష్ణ, మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి కాంగ్రెస్ అభ్యర్థులు వచ్చారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అది కాస్త ముదరడంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీ చార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయానికి బిఆర్ఎస్, సిపిఐ అభ్యర్థులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఎంపి వంశీకృష్ణ, మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి కాంగ్రెస్ అభ్యర్థులు వచ్చారు. ఈ క్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ఘర్షణ రాజుకొని ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీ చార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లను చైర్మన్ ఎన్నికలో పాల్గొననివ్వకుండా పోలీసులు అక్రమ కేసులు పెట్టి అడ్డుకున్నారు. చైర్మన్, వైఎస్ చైర్మన్ ఎన్నికలో పాల్గొనేందుకు వెళుతున్న క్యాతనపల్లి మున్సిపాలిటీ 21వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ స్వర్ణలతను మంగళవారం పోలీసులు అడ్డుకున్నారు. ఆమెపై కేసు నమోదైందని ఆమెను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. దీంతో బాల్క సుమన్ మీద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాళ్ల దాడికి దిగారు. కాంగ్రెస్ దాడిని బిఆర్ఎస్ నాయకులు ప్రతిఘటించారు. ఈ క్రమంలో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీ చార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు పోలీసులు, అధికారులను అడ్డం పెట్టుకుని మరోసారి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠం దక్కించుకునేందుకు కుట్రలు పన్నిందని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు.



# ప్రత్యూష కేసులో సిద్ధార్థరెడ్డికి చుక్కెదురు

## నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 :** సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్ధార్థ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నాలుగు వారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్ల శిక్షను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. పోస్టుమార్టంను అన్ ప్రొఫెషనల్‌గా నిర్వహించారని ఉన్నతన్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్ధార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రత్యూష మరుసటి రోజు మరణించగా.. సిద్ధార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యాయత్నమా లేక ఆత్మహత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్ధార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో 2004లో సిద్ధార్థ రెడ్డికి సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. 2011లో హైకోర్టు.. ఈ శిక్షను రెండేళ్లకు తగ్గించి, రూ.50,000 జరిమానా విధించింది. ఈ తీర్పుపై సిద్ధార్థ రెడ్డి, ప్రత్యూష తల్లి ఇద్దరూ 2012లో సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు. హైకోర్టు విధించిన జైలుశిక్షను సవాలు చేస్తూ నిందితుడు సిద్ధార్థరెడ్డి, అతడికి శిక్ష పెంచాలంటూ నటి ప్రత్యూష తల్లి సరోజిని సుప్రీం కోర్టును ఆశ్రయించారు. 2025 నవంబర్‌లో వాదనలు విన్న సుప్రీంకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తుది తీర్పు ఇచ్చింది. సిద్ధార్థ రెడ్డి పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం.. హైకోర్టు శిక్షను సమర్థించింది.



## రవాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**మొయినాబాద్, రాజముద్ర న్యూస్:** రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లాసహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజు మొయినాబాద్ పట్టణ కేంద్రంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ అనుబంధ స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ సిఐటియూ మొయినాబాద్ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సమాజంలో డ్రైవర్లది కీలక పాత్ర అని, అనేక ప్రమాదాలలో డ్రైవర్లు చనిపోతున్నారని, వారి కుటుంబాలు మొత్తం రోడ్డున పడుతున్నాయని, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్లకు, భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా రవాణ రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ మొయినాబాద్ మండల అధ్యక్షులుగా గోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శేఖర్, ప్రధాన కార్యదర్శిగా సందీప్, కోశాధికారిగా సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ప్రశాంత్, మల్లేష్, చాంద్ పాషా సహాయ కార్యదర్శులుగా శేఖర్, వినోద్ కుమార్, సురేందర్, సోషల్ మీడియా బాధ్యులుగా శివ, కమిటీ సభ్యులుగా 20 మందిని ఎన్నుకోవడం జరిగింది.

## కాలభైరవ స్వామి కి సింధూర పూజలు




**రామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** రామారెడ్డి మండలం ఇసన్నపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామికి మంగళవారం రోజున ఘనంగా సింధూర పూజలు నిర్వహించారు , ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు పూజారులు నిర్వహించారు, అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు రామచంద్రం, ఆలయ చైర్మన్ చింతల శంకర్, డైరెక్టర్లు, అసిస్టెంట్ ఈవో లక్ష్మణ్, పంతులు శ్రీనివాస్ శర్మ, వంశీ శర్మ , భక్తులు పాల్గొన్నారు.



## మోడల్ అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్ :** జిల్లాలో మోడల్ అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మహిళా, శిశు, దివ్యాంగుల,వయో వృద్ధుల శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మోడల్ అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎత్తు బరువు పరిశీలించి పోషక లోపం ఉన్న పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలో పిల్లల కి ప్రత్యేక నూతన ప్రి స్కూల్ సిలబస్ ప్రకారం బోధించే విధంగా చర్యలు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాలు ఓపెన్ చేసి పోషన్ ట్రాకర్ ద్వారా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వయో వృద్ధుల మెయింటెనెన్స్ కేసులు, సమస్యలు పరిష్కరించాలనీ మహిళాల పట్ల ఎలాంటి ఆకృత్యాలు జరగకుండా చట్టాల పై అవగాహన కల్పించాలని అయన అన్నారు. ఈ సమీక్ష సమావేశం లో జిల్లా శిశు సంరక్షణ ,ఉమెన్ వెల్ఫేర్, వయో వృద్ధుల గురించి చేయవలసిన వివిధ విషయాల పై సమీక్షించారు. అంగన్వాడి కేంద్రాల లో టాయిలెట్, డ్రింకింగ్ వాటర్ , రిపేర్స్ తొందర గా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహారావు , సూపరింటెండెంట్, జె.హుస్సేన్, డిసిపివో రవి కుమార్, ఎఫ్.ఆర్.వో బి.వినోద్ కుమార్, సంకల్ప జిల్లా కోఆర్డినేటర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## మల్లికార్జున స్వామి వారి జాతరకు ముఖ్యఅతిథిగా హాజరైన భీమ్ భరత్

**కీర్తి శేషులు రిపోర్టర్ కడుమూరు రాములు సంస్మరణ సభకు హాజరు**

**షాబాద్, రాజముద్ర న్యూస్:** షాబాద్ మండలం లింగారెడ్డి గూడ గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా మంగళవారం రోజు శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్. అలాగే ఎం ఎస్ గార్డెన్ లో హైదరాబాద్ పత్రిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కీర్తి శేషులు ఆంధ్రప్రభ రిపోర్టర్ కడుమూరు రాములు సంస్మరణ సభలో పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు. వారు చేసిన సేవలు గుర్తు చేశారు. ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇస్తూ, కొంత ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి , టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, చెన్నయ్య, హోప్ ఫౌండేషన్ కొండ విజయ్, సీనియర్ రిపోర్టర్లు, టీయూడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు సలీం, కార్యదర్శి యాదయ్య, స్థానిక రిపోర్టర్లు రామచంద్రయ్య, రమేష్, రఘు, శ్రీనివాస్, షాబాద్ సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్ రాహుల్ సే, సర్పంచ్ నర్సింలు, మండల అధ్యక్షులు చంద్ర శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి , బందయ్య , బాలరాజు , మద్దూరి మల్లేష్, విష్ణు వర్ధన్ రెడ్డి, అన్ని మండలాల రిపోర్టర్ లు , చేవెళ్ల అసెంబ్లీ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి, షాబాద్ మాజీ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాల కృష్ణ రెడ్డి, ఆలయ నిర్వాహకులు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలి

**మాజీ ఉపసర్పంచ్ బండారి రవీందర్**

- **మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన బండారి రవీందర్**



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** ప్రజల మనిషి, నిగర్వి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన ప్రజా సేవకుడు, మేడ్చల్ జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్ర వేసిన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ బండారి రవీందర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ప్రతాపసింగారంలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ బండారి రవీందర్ స్వయంగా కలిసి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సుధీర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండారి రవీందర్ మాట్లాడుతూ.. ప్రజా సేవలో నిరంతరం ముందుండే సుధీర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి ప్రజలకు సేవ చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అభిమానులు, నాయకులు సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో మేడిపల్లి మాజీ వార్డు మెంబర్ మెరుగు వెంకటేష్ యాదవ్, వివేకానంద కాలనీ అధ్యక్షులు సంఘపాక సుధాకర్, దంతూరి వెంకటేష్ గౌడ్ పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** తెలంగాణ జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) 72వ జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ నాయకత్వంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుల సమక్షంలో మస్జిద్ బండ కట్ట మైసమ్మ వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ 72వ జన్మదినాన్ని పురస్కరించుకుని, మైదానంలో పచ్చిగడ్డిపై భారీ 72 అడుగుల కేసీఆర్ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా ఆవిష్కరించారు. ఈ దృశ్యం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరామ్ కృష్ణారావు హాజరై కేక్ కట్ చేసి కేసీఆర్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ శతాయుష్మాన్ భవతో వందేళ్లు ఆరోగ్యంగా ఉండి తెలంగాణ ప్రజలకు మార్గదర్శకత్వం వహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమటి సాయి బాబా, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, రోజా, హరీష్ రావు, మాదాపూర్ డివిజన్ శ్రీనివాస్ గౌడ్, గోపిరాజు శ్రీనివాస్ రావు, శ్రీకాంత్, కొండాపూర్ డివిజన్ అల్లాఉద్దీన్ పటేల్, కిరణ్, క్రాంతి కిరణ్, శుభ్రాజు, మల్లారెడ్డి, సంగారెడ్డి, రాంకిషన్ గౌడ్, విజయ్ రెడ్డి, కె.ఎన్. రాములు, కొండాపూర్ డివిజన్ సంతోష్, బీఆర్ఎస్వీ రాజు, నరేందర్, కొండల్ రెడ్డి, శివరాజ్, మజీద్, ముజీబ్, సంతోష్ నాయుడు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కేసీఆర్ తెలంగాణ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే మహానాయకుడు కేసీఆర్" అని రవి యాదవ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉంటుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.



## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సాధనకై ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి కేసీఆర్ సచ్చుడో తెలంగాణ తెచ్చుడో అనే నినాదంతో ఉద్యమాన్ని చేపట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన స్ఫూర్తి ప్రదాత కేసీఆర్ అని తిరుమలాయపాలెం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న అన్నారు. మండల కేంద్రంలో మంగళ వారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి పార్టీ కార్యకర్తలకు,అభిమానులకు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల చేతుల్లో దగాపడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశానికి రోల్ మోడల్ గా నిలిపిన ఘనత కేసీఆర్ దేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కొండబాల వెంకటేశ్వర్లు, బోడా మంచానాయక్,మాజీ ఎంపీటీసీ ధరావత్ శంకర్, నాయకులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, కొవ్వూరి సత్తిరెడ్డి, పరికపల్లి శేఖర్,పోలేపొంగు వెంకటేశ్వర్లు,షేక్ సలీం,ఉప సర్పంచ్ షేక్ చందు,గడ్డం వీరభద్రం, బోడా జగదీష్,బావు సింగ్,పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు


**సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో గల శ్రీరామసాయ బృందావన్ కాలనీలో 28, 30, 32 డివిజన్ల సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు ,దండి శ్రీజ, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి ని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. అలాగే దండి సురేష్ దంపతులను పూలమాలలు వేసి,శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ అధికారంలో లేనప్పటికీ ఈ ప్రాంతాన్ని సిపిఐ పార్టీ అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు. మున్సిపాలిటీలో ప్రజల గొంతును వినిపించే అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ నాయకులు టీవీ రెడ్డి,అయ్యగారు,గుడివాడ శ్రీను, సాయి,వెంకట్ రెడ్డి,అంజయ్య,నాగమణి మేడం,సారధి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు

- **వికారాబాద్ కోర్టు సంచలన తీర్పు**
- **వివరాలు తెలిపిన వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారుణ హత్య, అత్యాచారం కేసులో నిందితుడికి జీవితఖైదు విధిస్తూ వికారాబాద్ ఒకటవ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు మంగళవారం చారిత్రాత్మక తీర్పు వెల్లడించింది. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపిన వివరాల ప్రకారం... నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా చేయడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. 2024లో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులుమద్ది గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం కాగా తిమ్మాపురం మాధవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వికారాబాద్ టౌన్ ఎస్ఐ అనిత క్రైమ్ నంబర్ 30/2024 కింద ఐపిసి సెక్షన్లు 302, 376, 379, 404, 201 కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. దర్యాప్తు చేపట్టిన పోలీస్ అధికారులు భాదితురాలు చేవెళ్ళ గ్రామానికి చెందిన ఎర్రోల్ల అనుసుజా గా గుర్తించినారు. టెక్నికల్, శాస్త్రీయ ఆధారాలతో నిందితుడు వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి గ్రామానికి చెందిన తలారి బాబు (అలియాస్ అవుసుపల్లి బాబు, 32 ఏళ్లు) అని గుర్తించి అరెస్ట్ చేసి, పక్కా ఆధారాలతో కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన సిహెచ్. చంద్ర కిషోర్ (× అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి, వికారాబాద్) నిందితుడిపై నేరం రుజువు కావడంతో సెక్షన్ 302 ఐపీసీ (హత్య) కింద జీవితకాల కారాగార శిక్ష, రూ. 5,000 జరిమానా, సెక్షన్ 201 ఐపీసీ (ఆధారాల చెరిపివేత) కింద 7 ఏళ్ల జైలు శిక్ష, రూ. 2,000 జరిమానా, సెక్షన్ 404 ఐపీసీ (సొత్తు అపహరణ) కింద 3 ఏళ్ల జైలు శిక్ష, రూ. 2,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన దర్యాప్తు అధికారులు ఏ. అంజనేయులు, టి. శ్రీను, ఏ. నాగరాజు, బి. భీమ్ కుమార్ (అప్పటి వికారాబాద్ ఇన్‌స్పెక్టర్లు) ప్రస్తుత ఎస్.హెచ్.ఓ కె. రఘు కుమార్ లను జిల్లా ఎస్పీ అభినందించారు. కోర్టులో బలమైన వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెరాజ్ ఫిర్దౌస్ ని, సాక్ష్యాధారాల సమర్పణలో విశేష కృషి చేసిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లు ఎల్. నరేందర్ ( ఏఎస్ఐ), జి. మాణిక్ ప్రభు, లైజన్ ఆఫీసర్ ఎస్. నిరంజన్ గౌడ్ ని ఎస్పీ ప్రశంసించారు.



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**రామారెడ్డి, రాజ ముద్ర న్యూస్ :** రామారెడ్డి మండలం ఉప్పల్వాయి గ్రామ శివారులో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు రామారెడ్డి రైతు బంధు మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత తెలంగాణ మహాత్ముడు కెసిఆర్ జన్మదిన వేడుకలు ఉప్పల్ వై శివారులో పచ్చని పంట చేనులో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించామ కు,. కెసిఆర్ అనే వ్యక్తి సబ్బండావర్గా లకు అన్ని పథకాలు వర్తింపజేసి రైతులకు కళ్ళలో ఆనందం చూసామని రైతు కోసమే 24 గంటల కరెంటును అందజేసిన మహోన్నతుడు కేసీఆర్ అని అభివర్ణించారు. ఇప్పుడున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేవలం మాటలకే పరిమితం అయ్యాడని ఎద్దేవ చేశారు రైతుల పక్షాన గాని సబ్బండ వర్గాలకు గాని చేసిన సేవలు ఏం లేవు ఖాళీ మాటలకే పరిమితం అయ్యాడని అన్నారు. రైతులకు రైతుబంధు రైతు బీమా ఎలాంటి రైతులకు సంబంధించిన పథకాలు నిర్...




## బీర్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

**బీర్కూర్, రాజముద్ర న్యూస్ :** బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు , విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యలోనే కాకుండా విలువల్లోనూ ముందుండాలని సూచించారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉన్నత విద్యలో రాణించి కళాశాలకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అధ్యాపకులు తమ అనుభవాలను పంచుకుంటూ, పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో, లక్ష్యసాధనకు కృషి ఎంత ముఖ్యమో వివరించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు తమ సీనియర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాటలు, నృత్యాలు, హాస్య నాటికలు ఆకట్టుకున్నాయి. కొన్ని సందర్భాల్లో భావోద్వేగ క్షణాలు నెలకొన్నాయి. విద్యార్థులు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలుపుతూ తమ అనుభవాలను పంచుకున్నారు. చివరిగా సీనియర్ విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు సమావేశం సంతోషం, భావోద్వేగం కలగలిపిన వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మ తేజ, ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ పద్మ, అధ్యాపకులు చంద్రశేఖర్, సత్తన్న, రంజిత్ ,కాంగ్రెస్ నాయకులు బసవరాజ్, రఘు తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గూడెం మధుసూదన్ రెడ్డి

**పఠాన్ చెరువు, రాజముద్ర న్యూస్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్ చెరువు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్ చెరువు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి ని అభినందించారని ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకుని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి బృందం ఎర్రవల్లి లోని కేసీఆర్ ఫామ్ హౌస్ లో కెసిఆర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీయేనని.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి పాల్గొన్నారు.



## కెసిఆర్ జన్మదిన వేడుకలు

**పఠాన్ చెరువు, రాజముద్ర న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని పఠాన్ చెరువు పట్టణంలోని పృథ్వీరాజ్ కార్యాలయం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పృథ్వీరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాడి ప్రజల కలలను సాకారం చేసిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ కోసం చేపట్టిన దీక్షలు, ఉద్యమాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత కేసీఆర్ దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో విశేష అభివృద్ధి సాధించిందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చారని వివరించారు.



## రంజాన్ పండుగ శాంతియుతంగా జరుపుకోవాలి: ఎస్సై కూచిపూడి జగదీష్

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో రంజాన్ మాస ప్రారంభం సందర్భంగా మండలంలోని హిందూ,ముస్లిం పెద్దలతో కలిసి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా,ప్రశాంతమైన వాతావరణంలో భక్తి శ్రద్ధలతో,సోదర భావంతో పండగను జరుపుకోవాలని తెలిపారు. రెచ్చగొట్టే ధోరణితో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై రామలింగారెడ్డి,సిబ్బంది మల్సూర్,వీరస్వామి,తదితర నాయకులు పాల్గొన్నారు.

## జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

### కాంగ్రెస్ శ్రేణులకు మోహన్ రెడ్డి పిలుపు..



**రామారెడ్డి రాజముద్ర న్యూస్ :** రాబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు కాంగ్రెస్ చేనులు సిద్ధం కావాలని మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి రెండు దపలు ప్రజలు అధికారాన్ని ఇస్తే, కుటుంబ పాలనతో, తెలంగాణను దోచుకున్నారని పేర్కొన్నారు. నిధులు, నియామకాలు, ఉద్యోగాలంటు, ప్రజలకు అరిచేతిలో వైకుంఠం అని చూయించి, ఆనాటి దొరల పాలలను తిరిగి కొనసాగించారని, అక్రమ, దొరల అహంకార పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడారని, తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకున్న ప్రజలకు, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించిన ఘనత కాంగ్రెస్కు దక్కుతుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ పెంపు, పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో మేస్చార్జీలు పెంచి నాణ్యమైన భోజనం అందిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని, ఇలాంటి కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒకరికి సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ శ్రేణులైన మనమందరం కృషి చేద్దామని పేర్కొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### వ్యవసాయ అధికారి రామడుగు వాణి

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మంజూరైన పరికరాల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని కూసుమంచి మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూసుమంచి మండలానికి గాను సీడ్ కం ఫెర్టీ డ్రిల్ 03,కల్టివేటర్/ఎంబి ప్లౌ /కేజ్ వీల్ 10, పవర్ వీడర్ 01,మొక్కజొన్న వొలిచే యంత్రం 01,(మేజ్ షెల్లర్ )సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయన్నారు. చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ, మహిళ రైతులకు 50 శాతం సబ్సిడీ,పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తులను ఈ నెల 18 నుండి 20 వ తేదీ వరకు వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. రైతులు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు,పట్టాదారు పాస్ బుక్ నఖలు,వ్యవసాయ అవసరాల నిమిత్తం జారీచేసిన ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్సి),లక్ష పైబడి ధర ఉన్న పరికరాలకు కనీసం ఎకరం వ్యవసాయ భూమి,లక్ష లోపు ఉన్న పరికరాలకు ఎకరం లోపు భూమి ఉన్న రైతులు తమ పాస్ పోర్ట్ ఫోటోలతో పూర్తి వివరాలు కోసం స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు.



## కెసిఆర్ జన్మదిన వేడుకలు

**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు శంకర్ పల్లి ప్రధాన చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.... మలిదశ ఉద్యమంతో తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచి, రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకులు, తెలంగాణ రాష్ట్ర స్వాప్నికులు మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ జాతిపిత ముమ్మాటికి కెసిఆర్ అని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే క్రమంలో చావునైన లెక్కచేయకుండా నిరాహార దీక్ష చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వాష్‌రూమ్‌లో సీక్రెట్ కెమెరాలు..

### కన్నడ నటి వీడియో రికార్డు చేసి, బ్లాక్‌మెయిల్

**న్యూఢిల్లీ :** ఒక కన్నడ నటికి చేదు అనుభవం ఎదురైంది. వాష్‌రూమ్‌లో రహస్య కెమెరాలు అమర్చి, ఆ దృశ్యాలతో తనను బ్లాక్‌మెయిల్ చేశారంటూ ఆమె ఆరోపించారు. నటి ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇటీవల బెంగళూరులోని కోరమంగళ ఇండోర్ స్టేడియంలో సెలబ్రిటీ విమెన్ క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. మూడురోజులపాటు జరిగిన ఆ మ్యాచ్‌లకు నటి హాజరయ్యారు. "ఆ టోర్నీలో భాగంగా రెండోరోజు స్టేడియంలోని రెస్ట్‌రూమ్‌ను ఉపయోగించాను. అక్కడ ఎవరో రహస్యకెమెరాలు పెట్టి, అశ్లీల వీడియోలు తీశారు. ఈ వీడియోలతో బ్లాక్ మెయిల్ చేయడంతో ఆ విషయం తెలిసింది. డబ్బు ఇవ్వకపోతే.. వాటిని సోషల్ మీడియాలో పెడతానంటూ బెదిరింపులు వచ్చాయి" అంటూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. ఆ ఘటనకు సంబంధించిన కొన్ని ఆధారాలను కూడా సమర్పించారు. వాటి ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి

# కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు**



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధనకు అహర్నిశలు పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించగా, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన నాయకత్వం కేసీఆర్ గారిదేనని నేతలు పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలు, రైతు సంక్షేమం, నీటిపారుదల ప్రాజెక్టులు, పేదల కోసం చేపట్టిన పథకాలు రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసాయని తెలిపారు. తెలంగాణ ప్రజల స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్ అని అయనపేరు తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని ఆయన చూపిన మార్గంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజా సంక్షేమమే మా లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు,నాయకులు శ్యామల సాయిలు, జావీద్ ఖాన్, జిలాని పాషా, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, సతీష్, గడీల జగన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మేడబోయిన విజయ్ కుమార్, శ్రీను, శంకరయ్య, ప్రవీణ్ రెడ్డి, శ్రీరాములు, కళ్యాణి, పల్లవి, రామకృష్ణ, వరికల శ్రీనివాస్, బుల్లెట్ శంకర్, రాజశేఖర్ రెడ్డి, కిరణ్ నాయక్, అశోక్, శేఖర్, శ్యామల శ్రీనివాస్, శ్యామల నరసింహ, జోసెఫ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అమర్ పటేల్, పాశం నరేందర్ రెడ్డి,అనిల్, నాగిరెడ్డి,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





## అన్ని దానాల కంటే

# అన్నప్రసాదం గొప్ప


**గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు**

- అనంత శక్తి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం
- అనంత శక్తి సమితి వారి అన్నప్రసాదానికి అపూర్వ స్పందన



**రామంతపూర్, రాజముద్ర న్యూస్:** అన్నదానం చేయడం వల్ల వేలాది యజ్ఞాలు చేయడం కంటే ఎక్కువ పుణ్యఫలితం కలుగుతుందని ఇది గత కర్మలను తొలగించి, దైవానుగ్రహాన్ని ఆకర్షిస్తుందని అనంత శక్తి సమితి ప్రధాన కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్ తెలియజేశారు. ఈ మేరకు రామంతపూర్ డివిజన్ ఆర్టీసి కాలనీలో అనంత శక్తి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమానికి రామంతపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత శక్తి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్యకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్ని దానాల్లో కంటే అన్నప్రసాదం చాలా గొప్పదని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఎంతో మందికి మనం సేవ చేసిన వాళ్లమవుతామని సమాజంలో డబ్బులు ఉన్నా కూడా పదిమందికి అన్నం పెట్టాలంటే ఎంతో అదృష్టం ఉండాలని అలాంటివారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే వారికి సహాయ సహకారాలు అందించాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువత ను ప్రోత్సహించిన వాళ్ళమవుతామని అన్నారు. ఈ సందర్భంగా అనంత శక్తి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్ మాట్లాడుతూ... అన్నదానం అనేది అన్ని దానాల్లోకెల్లా మొదటిదన్నారు ఇది మహాదానంగా పరిగణించబడుతుందని తెలిపారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అన్నాద్ భవన్తి భూతాని అని చెప్పినట్లుగా, ఆహారం సమస్త సృష్టిని పోషిస్తుందని గుర్తుచేశారు. ప్రతీ అమావాస్యకు అనంత శక్తి సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన ప్రసాద కార్యక్రమానికి అపూర్వస్పందన వస్తుందని తెలియజేస్తూనే, ప్రజలు భారీ సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనంత శక్తి సమితి అధ్యక్షులు కొండ్రాన్ పల్లి గిరిబాబు, కమిటీ సభ్యులు డాన్ బిక్షపతి, వరకవి నాగరాజు, ప్రకాష్, రవి శంకర్ గౌడ్, సుందర్ కల్లూరి, రామంతపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూరం శంకర్, దయాకర్ రెడ్డి, చాంద్ పాషా, మనీష్ తదితరులు పాల్గొన్నారు.





## మరకత శివాలయంలో బాహుబలి రచయిత విజయేంద్ర ప్రసాద్

**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** శంకర్ పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర దివ్య క్షేత్రంలో మంగళవారం రాజ్యసభ ఎంపీ, టాలీవుడ్ సినీ రచయిత, డైరెక్టర్ రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి విజయేంద్ర ప్రసాద్ ను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... పురాతన శివలింగాన్ని దర్శించుకోవడం ఎంతో ప్రశాంతంగా ఉందని, బ్రహ్మసూత్ర మరకత శివ లింగం కలిగిన ఆలయాలు చాలా అరుదుగా ఉన్నాయని చెప్పారు. దేశంలో రెండే బ్రహ్మసూత్రం కలిగిన మరకత లింగాలు ఉన్నాయని, ఒకటి తమిళనాడు రాష్ట్రంలో, మరొకటి తెలంగాణ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోని చందిప్పలోనే ఉందని చెప్పారు. రోజురోజుకు మరకత శివాలయానికి వివిఐపీల తాకిడి బాగా పెరుగుతుందని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సాయిశివ, ప్రమోద్ ఉన్నారు.

# విద్యుత్ ముప్పునకు మోక్షం

### యుద్ధప్రాతిపదికన వైర్ల మరమ్మతులు

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**

- వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు






**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి డివిజన్ పరిధిలోని లేక్ వ్యూ కాలనీ, విష్ణుపురి కాలనీల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్ల సమస్య పరిష్కా రమైంది. ఈ కాలనీల్లో విద్యుత్ తీగలు చాలా తక్కువ ఎత్తులో వేలాడుతూ ఉండటంతో అటుగా వెళ్లే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ క్షణంలోనైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని కాలనీవాసులు భయాందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి వెంటనే విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను వివరించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అధికారులు మంగళవారం ఉదయం సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రమాదకరంగా ఉన్న వైర్లను సరిచేసి ప్రజలకు పొంచి ఉన్న ముప్పును తప్పించారు. తమ విన్నపంపై తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించిన అధికారులకు తుంగతుర్తి రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి విజయ్ కుమార్ రెడ్డి, పీర్జాదిగూడ ఏఈ సత్యనారాయణ రెడ్డి, లక్ష్మణ్ బాబు (సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్), భాస్కర్ (లైన్ మెన్), సురేందర్ (జూనియర్ అసిస్టెంట్), ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోడింగ్ కాదు.. ఏఐని ఎలా ఉపయోగించాలనేదే కీలకం : నందన్ నీలేకని



కృత్రిమ మేధ అనేది సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ గ్రామర్‌ను తిరిగి రాస్తోందని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని పేర్కొన్నారు. కోడ్ రాయడం అనేది టెక్ నిపుణులకు ఇకపై అంత ప్రాముఖ్యం కాకపోవచ్చన్నారు. ఇన్ఫోసిస్ ఇన్వెస్టర్ డే సందర్భంగా నీలేకని మాట్లాడుతూ.. గతంలో వచ్చిన సాంకేతిక మార్పుల కంటే వేగంగా ఏఐని అందిపుచ్చుకుం టున్నారన్నారు. వ్యాపార నిర్వహణను సమూలంగా మార్చేందుకు ఏఐ సిద్ధంగా ఉందన్నారు. "ఇకపై కోడ్ రాయడం ప్రధాన లక్ష్యం కాదు. ఏఐతో పనిచేయించడం, సంబంధిత టూల్స్‌ను వినియోగించి బిజినెస్ లక్ష్యాలు సాధించడమే కీలకం. కస్టమర్, ఆపరేటింగ్, టాలెంట్ సహా నమూనాలన్నీ మారాల్సి ఉంటుంది. ఇది ఎలా పనిచేస్తుందన్న విషయంపై ప్రతి సంస్థ ఆలోచించుకోవాలి. అయితే, కోడింగ్‌కు ప్రాధాన్యం తగ్గిపోయే అవకాశం ఉన్నప్పటికీ.. కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయి. ఏఐ ఇంజినీర్లు, ఫార్వర్డ్ డిప్లాయ్‌మెంట్ ఇంజినీర్లు, ఫోరెన్సిక్ విశ్లేషకుల అవసరం ఉంది. వంద కోట్ల మందికి ఇంటర్నెట్ చేరువయ్యేందుకు దశాబ్దకాలం పడితే.. స్మార్ట్‌ఫోన్లకు ఐదేళ్లు పట్టింది. కానీ, ఏఐ మాత్రం రెండేళ్లలోనే అందరికీ చేరువవుతుంది" అని నందన్ నీలేకని పేర్కొన్నారు.






# గిగ్ వర్కర్ల కోసం కర్ణాటక కీలక నిర్ణయం


## వారి నుంచి 1 శాతం ఫీజు

గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్విగ్గీ, జొమాటో వంటి అగ్రిగేటర్ ప్లాట్‌ఫామ్‌ల నుంచి ప్రతి లావాదేవీపై 1శాతం వరకు సంక్షేమ ఫీజు వసూలు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. సంక్షేమ రుసుము ఒకశాతంగా పేర్కొన్నప్పటికీ.. ఆయా అగ్రిగేటర్ ప్లాట్‌ఫామ్‌ల ఫీజుపై గరిష్ఠ పరిమితిని నిర్ణయించింది. ఆహార పదార్థాలు, సరుకులు పంపిణీ చేసే స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, జెప్టో, బిగ్‌బాస్కెట్ వంటి ప్రతి లావాదేవీకి గరిష్ఠంగా 0.50పైసలుగా నిర్ణయించింది. ర్యాపిడో, ఊబర్, నమ్మయాత్రి, రైడ్ సర్వీసుల్లో బైక్‌లకు 0.50 పైసలు, త్రీవీలర్‌కు 75 పైసలు, ఫోర్ వీలర్ సర్వీసులకు ఒక రూపాయి ఫీజు వసూలు చేయనున్నట్లు పేర్కొంది. పోర్టర్, డెలివరీ వంటి లాజిస్టిక్ సర్వీస్ ప్రొవైడర్లకు వాహనం కేటగిరి ఆధారంగా గరిష్ఠంగా రూ.1.5పైసలను వసూలు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సంక్షేమ ఫీజులను అగ్రిగేటర్ ప్లాట్‌ఫామ్‌లు లెక్కించి ప్రభుత్వ ఖాతాలో జమచేయాలని ఆదేశించింది.

# అభిషేక్ శర్మ తడబాటు!

**టీమ్ఇండియా టీ20 స్పెషలిస్ట్ బ్యాటర్ అభిషేక్ శర్మ పేరు చెబితే సునామీ ఇన్నింగ్స్‌లే గుర్తుకువస్తాయి. ప్రత్యర్థి బౌలర్లను అతడు హడెలెత్తించే ఊచకోతే జ్ఞప్తికి వస్తుంది. కానీ.. అభిషేక్ శర్మ గత కొన్ని ఇన్నింగ్స్‌లుగా తడబడుతున్నాడు. పొట్టి ప్రపంచకప్‌లో టీమ్ఇండియా ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లు ఆడింది. ఉదర సంబంధ సమస్యతో బాధపడిన అభిషేక్.. దిల్లీ వేదికగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో పాల్గొనలేదు. అమెరికాతో, పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచుల్లో డకౌట్ అయ్యాడు. అభిషేక్ ఇప్పటివరకు ఈ ప్రపంచకప్‌లో తన పరుగుల ఖాతా తెరవలేదు.**

పొట్టి ప్రపంచకప్‌నకు ముందు స్వదేశంలో.. భారత్, న్యూజిలాండ్ మధ్య అయిదు టీ20ల సిరీస్ జరిగిన విషయం తెలిసిందే. దీన్ని 4-1 తేడాతో టీమ్ఇండియా సొంతం చేసుకుంది. మొదటి టీ20లో అభిషేక్ కేవలం 35 బంతుల్లోనే 84 పరుగులు సాధించాడు. రెండో మ్యాచ్‌లో మాత్రం గోల్డెన్ డకౌట్ అయ్యాడు. మూడో టీ20లో మళ్లీ రిథమ్ అందుకున్న అభిషేక్ 20 బంతుల్లోనే 68 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. కానీ నాలుగో టీ20లో మళ్లీ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. అయిదో మ్యాచ్‌లో దూకుడుగా ఆడి 16 బంతుల్లో 30 పరుగులు చేశాడు.




### చివరి ఏడు ఇన్నింగ్స్‌ల్లో..

ఇలా అతడు తన చివరి ఏడు ఇన్నింగ్స్‌ల్లో నాలుగు సార్లు డకౌట్లయ్యాడు. అలాగే అందులో రెండు హాఫ్ సెంచరీలున్నాయి. ఇది కాస్త ఆందోళన కలిగించే అంశమే. కానీ అభిషేక్ శర్మకు ఒక్క ఇన్నింగ్స్ చాలు.. తిరిగి గాడిలో పడటానికి. ఇప్పటికే భారత్ సూపర్ 8కి చేరుకుంది. గ్రూప్ స్టేజీలో నామమాత్రమైన నాలుగో మ్యాచ్ నెదర్లాండ్స్‌తో అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా బుధవారం జరగనుంది. ఈ మ్యాచ్‌లో అభిషేక్ మంచి ఇన్నింగ్స్ ఆడి తిరిగి టచ్‌లోకి రావాల్సిన అవసరం ఉంది.

### బౌలర్లు.. డీ కోడ్ చేశారా?

అభిషేక్ శర్మను బౌలర్లు డీ కోడ్ చేశారా.. అందుకే వరుసగా ఇలా బ్యాటింగ్‌లో విఫలమవుతున్నాడా.. అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. కానీ అభిషేక్‌ను ఇంకా బౌలర్లు డీ కోడ్ చేయలేదనే పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అతడు మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడాలని చూడటం వల్లే కొన్నిసార్లు వికెట్ కోల్పోతున్నాడని వారు విశ్లేషిస్తున్నారు. అభిషేక్ ఒకటి రెండు బంతులు చూసి, తర్వాత నుంచి తన ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాలని సూచిస్తున్నారు. టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ సైతం అభిషేక్‌ను తొలి బంతికి సింగిల్ తీయమని సూచిస్తున్నాడు. తర్వాత వేగం పెంచమంటున్నాడు. సూపర్ 8 ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇకపై అభిషేక్ శర్మ బ్యాట్‌తో రాణించడం టీమ్ఇండియాకు ఎంతో కీలకం. ఈ నేపథ్యంలో అతడు వచ్చీరాగానే నేరుగా టాప్‌గేర్‌లోకి వెళ్లకుండా.. క్రమంగా వేగం పెంచుతూ పరుగుల వరద పారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత పొట్టి ప్రపంచకప్‌లో.. శ్రీలంక ఓపెనర్ నిశాంక, కెనడా ఓపెనర్ యువరాజ్ సమ్రా సెంచరీలు సాధించిన నేపథ్యంలో ఐసీసీ టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నం.1 స్థానంలో కొనసాగుతున్న అభిషేక్ శర్మ సైతం సెంచరీ చేస్తే చూడాలని అభిమానులు ఉవ్విళ్లూరుతున్నారు. తాను బౌలర్ల పద్మవ్యూహంలో చిక్కుకునే అభిమన్యుడు కాదని.. దాన్ని ఛేదించే అర్జునుడు అని మరోసారి నిరూపించుకోవాలని వారు ఆకాంక్షిస్తున్నారు.



# లాభాల్లో ముగిసిన సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ లాభాల్లో ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ షేర్లు రాణించడంతో స్వల్ప లాభాల్లో స్థిరపడ్డాయి. సెన్సెక్స్ 173.81 పాయింట్ల లాభంతో 83,450.96 వద్ద ముగియగా.. నిఫ్టీ 42.65 పాయింట్ల లాభంతో 25,725.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.68గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, బీఈఎల్, ఎల్అండ్‌టీ, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎటెర్నల్, టాటా స్టీల్, ట్రెంట్, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.18 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4936.25 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




# కెనడాపై న్యూజిలాండ్ ఘన విజయం

చెన్నై వేదికగా పొట్టిప్రపంచకప్‌లో భాగంగా కెనడాతో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న కెనడా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 173 పరుగులు చేసింది. అనంతరం ఛేదనకు దిగిన కివీస్ 15.1 ఓవర్లలోనే కేవలం 2 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. గ్లెన్ పిలిఫ్స్ (76, 36 బంతుల్లో, 4 ఫోర్లు, 6 సిక్స్‌లు), రచిన్ రవీంద్ర (59; 39 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) అజేయ హాఫ్‌సెంచరీలు సాధించారు. టిమ్ సీఫెర్ట్ (6) బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. ఫిన్ అలెన్ (21) ఫర్వాలేదనిపించాడు. కెనడా బౌలర్లలో డిల్లాన్ హేలిగర్, సాద్ బిన్ జాఫర్ తలో వికెట్ తీసుకున్నారు. అంతకు ముందు కెనడా ఇన్నింగ్స్‌లో ఓపెనర్ యువరాజ్ సమ్రా బ్యాట్‌తో రాణించాడు. 58 బంతుల్లోనే సెంచరీ నమోదు చేశాడు. 110 పరుగుల వద్ద (65 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్స్‌లు) జాకబ్ డఫీ బౌలింగ్‌లో గ్లెన్ ఫిలిప్స్‌నకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దిల్‌ప్రీత్ బజ్వా 36 పరుగులతో రాణించాడు. అతడు యువరాజ్‌తో కలిసి తొలి వికెట్‌కు 84 బంతుల్లో 116 పరుగులు జత చేశాడు. కివీస్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ, జాకబ్ డఫీ, కేల్ జెమీసన్, జేమ్స్ నీషమ్ తలో వికెట్ తీసుకున్నారు. ఈ విజయంతో న్యూజిలాండ్ సూపర్ 8లోకి ప్రవేశించింది.

# ఐర్లాండ్-జింబాబ్వే మ్యాచ్ రద్దు


## ఆస్ట్రేలియాకు షాక్

రెండు పరాజయాలతో సూపర్ 8 ఛాన్స్‌ను వేరే జట్ల ఫలితంపై ఆధారపడాల్సిన దుస్థితిలో ఉన్న ఆస్ట్రేలియాకు షాక్ తగిలింది. టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 3.00 గంలకు ఐర్లాండ్, జింబాబ్వే మధ్య మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. వర్షం వల్ల మ్యాచ్ జరగలేదు. ఎంతకీ వరుణుడు కరుణించకపోవడంతో ఒక్క బంతి కూడా పడకుండానే మ్యాచ్ రద్దైనట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో ఐర్లాండ్, జింబాబ్వేలకు చెరో పాయింట్ వచ్చింది. ఈ పరిణామంతో ఆస్ట్రేలియా అధికారికంగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. గ్రూప్ బీలో శ్రీలంక, జింబాబ్వే, ఆస్ట్రేలియా, ఐర్లాండ్, ఒమన్ ఆడుతున్న విషయం తెలిసిందే. మూడు మ్యాచులకు మూడింట్లోనే పరాజయం పాలైన ఒమన్ ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించింది. శ్రీలంక సూపర్ 8కి క్వాలిఫై అయింది. దాని ఖాతాలో 6 పాయింట్లున్నాయి. తాజాగా ఐర్లాండ్‌తో వర్షం కారణంగా మ్యాచ్ రద్దు కావడంతో జింబాబ్వే ఖాతాలోకి ఒక పాయింట్ వచ్చింది. దీంతో ఆ జట్టు 5 పాయింట్లతో సూపర్ 8కు క్వాలిఫై అయింది. గ్రూప్ బీ నుంచి ఆస్ట్రేలియా, ఐర్లాండ్ టోర్నీ నుంచి ఇంటి ముఖం పట్టాయి. శుక్రవారం (ఫిబ్రవరి 20) ఆస్ట్రేలియా, ఒమన్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ పోరులో ఆసీస్ విజయం సాధించినా.. దాని ఖాతాలో కేవలం నాలుగు పాయింట్లే ఉంటాయి. దీంతో అది ఆసీస్ విషయంలో నామమాత్రపు మ్యాచే. ఇప్పటికే గ్రూప్ ఏ నుంచి భారత్... గ్రూప్ సీ నుంచి వెస్టిండీస్, ఇంగ్లాండ్... గ్రూప్ డీ నుంచి దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ సూపర్ 8కు వెళ్లాయి. తాజాగా గ్రూప్ బీ నుంచి శ్రీలంకతోపాటు జింబాబ్వే సూపర్ 8కి అర్హత సాధించింది. గ్రూప్ ఏలో మరో స్లాట్ భర్తీ కావాల్సి ఉంది. ఆ స్థానం కోసం పాకిస్థాన్, యూఎస్ఏ పోటీపడుతున్నాయి.



# గౌతమ్ గంభీర్‌కు కీలక పదవిని ఆఫర్ చేసిన రాజస్థాన్ రాయల్స్

ప్రస్తుతం టీమ్ఇండియా హెడ్‌కోచ్‌గా వ్యవహరిస్తున్న గౌతమ్ గంభీర్‌కు ఐపీఎల్ ఫ్రాంఛైజీ రాజస్థాన్ రాయల్స్ కీలక పదవిని ఆఫర్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. మెంటార్ లేదా సీఈవో, స్ట్రాటజిక్ పార్టనర్ స్థానాలు అతడికి ఇస్తామని రాజస్థాన్ రాయల్స్ చెప్పినట్లు సమాచారం. ఆ ఫ్రాంఛైజీ వాటాలు చేతులు మారనున్న నేపథ్యంలో ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం జాతీయ జట్టుకు హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్న నేపథ్యంలో రాజస్థాన్ రాయల్స్ ప్రతిపాదనను గౌతమ్ గంభీర్ అంగీకరించే అవకాశం కనిపించడం లేదు. బీసీసీఐ ఒప్పందం ప్రకారం గంభీర్ 2027 ప్రపంచకప్ వరకు టీమ్ఇండియాకు హెడ్‌కోచ్‌గా కొనసాగే అవకాశముంది. అలాగే ప్రస్తుతం అతడు టీ20 వరల్డ్ కప్ 2026 నేపథ్యంలో తీరిక లేకుండా ఉన్నాడు. భారత్ ఇప్పటికే సూపర్ 8కు చేరుకున్న విషయం తెలిసిందే. పొట్టి ప్రపంచ కప్ తర్వాత.. 2027లో వన్డే వరల్డ్ కప్ ఉన్నందున గంభీర్ జాతీయ జట్టుకు సేవలందించేందుకే మొగ్గు చూపించే అవకాశముంది. ప్రస్తుత పరిస్థితుల్లో అతడు తిరిగి ఐపీఎల్ బాధ్యతలు తలకెత్తుకునే అవకాశం కనిపించడం లేదు. గంభీర్ గతంలో ఐపీఎల్‌లో బ్యాటర్‌గానూ రాణించాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ మూడు టైటిళ్లు గెలుచుకోవడంలో కీలకపాత్ర పోషించాడు. రెండుసార్లు కెప్టెన్‌గా, ఒకసారి మెంటార్‌గా విజయంలో భాగస్వామి అయిన విషయం తెలిసిందే. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు మెంటార్‌గా వ్యవహరించాడు. అతడి పర్యవేక్షణలోనే ఆ జట్టు వరుసగా రెండు సీజన్లలో ప్లేఆఫ్స్‌లకు అర్హత సాధించి, మూడోస్థానంలో నిలిచింది.






# డేటా సెంటర్లపై 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి: అదానీ గ్రూప్

**అహ్మదాబాద్:** గౌతమ్ అదానీకి చెందిన వ్యాపార సంస్థ అదానీ గ్రూప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారీ పెట్టుబడి ప్రకటించింది. 2035 నాటికి పునరుత్పాదక ఇంధనంతో నడిచే హైపర్‌స్కేల్ -రెడీ డేటా సెంటర్ల అభివృద్ధికి 100 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టనుంది. ఏఐ విషయంలో ప్రపంచంలో భారత్‌ను అగ్రభాగాన నిలిపేందుకు ఈ పెట్టుబడి దోహదపడుతుందని అదానీ గ్రూప్ తన ప్రకటనలో పేర్కొంది. ప్రపంచం ఇప్పుడు పారిశ్రామిక విప్లవానికి మించిన వేగంతో ఇంటెలిజెన్స్ రివల్యూషన్‌లోకి అడుగుపెడుతోందని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు. ఎనర్జీ, కంప్యూటర్‌ల మధ్య సమతుల్యతను సాధించే దేశాలే తదుపరి దశాబ్దపు రూపురేఖల్ని మార్చనున్నాయని పేర్కొన్నారు. ఈ రంగంలో భారత్ నాయకత్వ స్థానం వహించనుందని అదానీ అన్నారు. ఇందులోభాగంగానే అదానీ గ్రూప్ తరఫున డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ రూపంలో బలమైన పునాదులు వేస్తున్నామని పేర్కొన్నారు. ఏఐ యుగంలో భారతదేశం కేవలం వినియోగదారుడిగా కాకుండా.. బిల్డర్‌గా, ఇంటెలిజెన్స్ ఎగుమతిదారుగా నిలవబోతోందని, అందులో అదానీ గ్రూప్ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. తాజా పెట్టుబడి ప్రకటన ద్వారా 2035 నాటికి పునరుత్పాదక ఇంధనంతో నడిచే-రెడీ డేటా సెంటర్ కెపాసిటీని నిర్మించడంపై అదానీ గ్రూప్ దృష్టిసారిస్తుంది. ఈ పెట్టుబడులతో సర్వర్ల మ్యానుఫ్యాక్చరింగ్, క్లౌడ్ ప్లాట్‌ఫామ్స్, ఇతర అనుబంధ రంగాల్లో మరో 150 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అదానీ గ్రూప్ పేర్కొంది. మొత్తంగా రాబోయే దశాబ్దకాలంలో ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎకోసిస్టమ్ 250 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించనుందని తెలిపింది. అదానీకానెక్స్ ఇప్పటికే 2 గిగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్‌ను కలిగిఉంది. దీన్ని 5 గిగావాట్ల సామర్థ్యానికి పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం గూగుల్‌తో కలిసి విశాఖపట్నం, నొయిడాల్లో; మైక్రోసాఫ్ట్‌తో కలిసి హైదరాబాద్, పుణెల్లో డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తోంది.

రాజముద్ర
www.rajamudranews.com
తెలుగు దిన పత్రిక

## దురంధర్-2 మూవీకి ఆటకం



ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న 'ధురంధర్ 2' చిక్కుల్లో పడింది. ఈ సినిమా నిర్మాణ సంస్థ ముంబయిలో షూటింగ్ చేసుకోవడానికి వీల్లేదని దీనిపై బ్యాన్ విధించాలని బృహన్ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ బ్యాన్ ప్రభావం షూటింగ్‌పై పడనుంది. ముంబయిలో చిత్రీకరణకు అనుమతి ఇవ్వాలని నిర్మాణ సంస్థ అప్లై చేసుకోగా.. దానికి మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు ఇవ్వలేదు. అంతేకాకుండా దీనిపై శాశ్వతంగా బ్యాన్ విధించాలని ప్రభుత్వాన్ని కోరింది. గతంలో షూటింగ్ నిర్వహించిన సమయంలో టీమ్ నిబంధనలను ఉల్లంఘించిందని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కార్పొరేషన్ వెల్లడించింది. ముంబయిలోని పలు వీధుల్లో ఇటీవల దీని షూటింగ్ జరిగిందని ఆ సమయంలో క్రాకర్లు, మండే పదార్థాలు ఉపయోగించారని అది షరతులను ఉల్లంఘించినట్లేనని అధికారులు పేర్కొన్నారు. ఆదిత్యధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్'. గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్‌గా 'ధురంధర్:ది రివెంజ్' రానుంది. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## అకౌంట్‌లో రూ.లక్ష చూస్తే చాలనుకున్నా : విశ్వక్ సేన్



ఒకప్పుడు తన అకౌంట్‌లో రూ.50వేలు చూడటం ఓ కల అని విశ్వక్ సేన్ అన్నారు. 'హిట్' సినిమాకు అడ్వాన్స్ బ్యాంక్‌లో పడే వరకూ తన అకౌంట్‌లో అంత డబ్బు ఎప్పుడూ చూడలేదని గుర్తుచేసుకున్నారు. తాజాగా ఓ చిట్‌చాట్‌లో పాల్గొన్న ఆయన కెరీర్ ప్రారంభ రోజుల గురించి పంచుకున్నారు. "మా నాన్న కరాటే నేర్పించేవారు. దానివల్ల డబ్బులు రావడం లేదని కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లోకి వచ్చారు. నేను పుట్టినప్పుడు మాకు సొంత ఇల్లు కూడా లేదు. పెద్ద చదువులు చదవాలంటే డబ్బులు ఎక్కువవుతాయని డిగ్రీలో చేరాను. నా అకౌంట్‌లో రూ.లక్ష చూస్తే చాలు అనుకున్నాను. 'ఫలక్‌నుమా దాస్' రిలీజ్ అయిన తర్వాతనే మొదటిసారి నా అకౌంట్‌లో అంత డబ్బు చూశాను. అంతకు రెండు రోజుల ముందు 'హిట్' సినిమాకు అడ్వాన్స్ ఇచ్చినప్పుడు బ్యాంక్ ఖాతాలో రూ.50వేలు చూసి ఆనందించాను". "నేను ఏ విషయాన్ని అయినా ముక్కుసూటిగా చెబుతాను. దానివల్ల కొన్నింటిని కోల్పోయాను. కానీ, కొన్ని విషయాల్లో గర్వంగా ఉన్నా. ఇంట్లో, బయట.. ఎక్కడైనా ఒకేలా ఉంటాను. చిన్నప్పటినుంచి ఎలా ఉన్నానో, ఇప్పుడు కూడా అలానే ఉన్నా. ఇండస్ట్రీకి వచ్చాను కదా.. అని సడన్‌గా బుద్ధుడిలా మారిపోలేను. నా దృష్టిలో ఒక్కసారి వ్యక్తిత్వాన్ని కోల్పోతే మనిషి బతికి ఉన్నా వృథానే. అందుకే దాన్ని వదులుకోను. క్యారెక్టర్‌ని కోల్పోతే మనపై మనకే గౌరవం పోతుంది. ఇలాఉంటే ఇండస్ట్రీలో రాణించలేనని చాలామంది భయపెట్టారు. 'కొన్ని రోజుల్లోనే వెళ్లిపోతావు', 'ఉండనివ్వరు నిన్ను' అని అన్నారు. మన సినిమాలే మన గురించి మాట్లాడతాయని నమ్ముతాను. సినిమా హిట్ అయితే అందులో హీరో ఎవరు అని కూడా చూడకుండా థియేటర్‌కు వస్తారు. అలాగే కథ బాగోకపోతే హీరో మనవాడే కదా అని అనుకొని సినిమాను ఎవరూ హిట్ చేయరు" అని అన్నారు.



ఒకప్పుడు టాలీవుడ్‌లో గోల్డెన్ లెగ్‌గా వెలిగిపోయిన టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే, వరుస ఫ్లాపులతో కాస్త వెనకబడినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఎప్పుడూ హాట్ టాపిక్‌గానే ఉంటోంది. నిత్యం వార్తల్లో నిలుస్తోంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న పూజా, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. ప్రభాస్ అభిమానులు ఆమెపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజా ఇంటర్వ్యూలో పూజా హెగ్డేకు ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. "సోషల్ మీడియా వాడకం అస్సలు తెలియని లేదా చాలా తక్కువగా వాడే స్టార్ హీరో ఎవరు?" అని అడగ్గా.. పూజా ఏమాత్రం తడబడకుండా ప్రభాస్ అని చెప్పేసింది. అంతటితో ఆగకుండా.. "నిజం చెప్పాలంటే

## ప్రభాస్‌కు దాని గురించి ఏమీ తెలియదు

### పూజా హెగ్డే వ్యాఖ్యలపై ప్రభాస్ అభిమానుల ఆగ్రహం

ప్రభాస్‌కు సోషల్ మీడియా గురించి ఏమీ తెలియదు. ఆయన అకౌంట్స్ అన్నీ ఒక టీమ్ చూసుకుంటుంది. ఆయన ఎప్పుడూ అందులో యాక్టివ్‌గా ఉండడు. నేను చూసిన ఎంతోమంది స్టార్స్‌లో అతను సోషల్ మీడియాని తక్కువ వాడతారు" అంటూ నవ్వేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో అది చూసిన ప్రభాస్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో రచ్చ మొదలుపెట్టారు. మా డార్లింగ్‌కు సోషల్ మీడియా తెలియకపోవడం ఏంటి? ఆయనకు హడావుడి చేయడం ఇష్టం ఉండదు అంతే అంటూ కౌంటర్లు ఇస్తున్నారు. మరికొందరైతే.. నీకు వరుసగా ఫ్లాపులు వస్తున్నాయి కాబట్టే.. మా హీరో పేరు వాడుకుని వార్తల్లో ఉండాలని చూస్తున్నావా? అంటూ ఘాటుగా విమర్శిస్తున్నారు. నెట్టింట పూజా హెగ్డేను టార్గెట్ చేస్తూ ట్రోల్స్ వస్తున్నాయి.

## వారణాసిలో శివభక్తుడిగా కనిపిస్తా: ప్రకాశ్ రాజ్






భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం పాన్ వరల్డ్ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు సినిమా విషయాలపై గోప్యత పాటించిన రాజమౌళి, ఇటీవల ఒక్కో అప్డేట్‌ను బయట పెడుతూ అభిమానుల్లో హైప్‌ను మరింత పెంచుతున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండగా, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో నటిస్తోంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' పాత్రలో కనిపించనున్నాడు. ఈ ముగ్గురు ప్రధాన పాత్రల ఫస్ట్ లుక్స్‌ను ఇప్పటికే చిత్రబృందం విడుదల చేయగా, టైటిల్ టీజర్ ద్వారా 'వారణాసి వరల్డ్' ఎలా ఉండబోతుందో ఒక విజువల్ శాంపిల్‌ను చూపించారు. ఓ హాలీవుడ్ ఇంటర్వ్యూలో రాజమౌళి సినిమా జానర్, కథ నేపథ్యంపై స్వల్ప హింట్స్ కూడా ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఈ చిత్రంలో రామాయణానికి సంబంధించిన ఓ ఎపిసోడ్ కూడా ఉండబోతుందని రాజమౌళి స్వయంగా వెల్లడించారు. కొన్ని నిమిషాల పాటు మహేష్ బాబు శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. ఆ ఎపిసోడ్ షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యిందని, ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయని సమాచారం. ఈ అంశం సినిమా మీద అంచనాలను మరింత పెంచింది. ఇక తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ సినిమాలో నటిస్తున్న విషయం కొంతకాలం క్రితమే వెల్లడించగా, ఇప్పుడు తన పాత్రను కూడా స్వయంగా బయటపెట్టారు. ఇటీవల ఓ న్యూస్ ఛానల్ డిబేట్‌లో పాల్గొన్న ఆయన, 'వారణాసి' చిత్రంలో తాను మహా శివభక్తుడి పాత్ర పోషిస్తున్నానని తెలిపారు. ఈ పాత్ర తన నటనా జీవితంలో మరో ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రకాశ్ రాజ్ గతంలో రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'విక్రమార్కుడు' చిత్రంలో నటించారు. అలాగే మహేష్ బాబుతో 'రాజకుమారుడు' నుంచి 'గుంటూరు కారం' వరకు అనేక హిట్ చిత్రాల్లో కలిసి నటించారు. వీరిద్దరి కాంబినేషన్‌కు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆదరణ ఉంది. గతంలో 'ఢమరుకం' చిత్రంలో శివుడి పాత్రలో కనిపించిన ప్రకాశ్ రాజ్, ఇప్పుడు శివభక్తుడిగా నటించడం విశేషం. ప్రస్తుతం 'వారణాసి' తదుపరి షెడ్యూల్‌కు చిత్రబృందం సిద్ధమవుతోంది. విజువల్ గ్రాండియర్, మైథాలజీ ఎలిమెంట్స్, యాక్షన్ అడ్వెంచర్ మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సమ్మర్ సీజన్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అభిమానులు మాత్రం ఈ సినిమాను భారతీయ సినిమా గర్వంగా నిలిచే ప్రాజెక్ట్‌గా భావిస్తూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## సేయాన్‌తో వస్తున్న శివకార్తికేయన్




కోలీవుడ్ సెన్సేషనల్ స్టార్ శివకార్తికేయన్ తన 26వ సినిమా అప్‌డేట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. గతేడాది 'అమరన్' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న శివకార్తికేయన్– కమల్ హాసన్ కాంబో, ఇప్పుడు 'సేయోన్' అనే పవర్‌ఫుల్ ప్రాజెక్ట్‌తో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఫిబ్రవరి 16న ఈ చిత్ర టైటిల్‌తో ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన మేకర్స్ తాజాగా ఫస్ట్ గ్లింప్స్‌ను వదిలారు. ఫస్ట్ గ్లింప్స్‌లో శివకార్తికేయన్ సాంప్రదాయ ధోతీ, విభూతి మరియు రుద్రాక్షలతో కనిపిస్తూనే, చేతిలో కాగడా పట్టుకుని ఊగిపోతున్నట్లు కనిపిస్తున్నాడు. శివకార్తికేయన్ పాత్ర చూస్తుంటే.. ఈ సినిమా తమిళ దేవుడు మురుగన్ (సుబ్రహ్మణ్య స్వామి) అంశతో ముడిపడి ఉన్నట్లు తెలుస్తోంది. 'సేయోన్' అంటే రాజు అని అర్థం. మురుగన్‌ని తమిళంలో 'సేయోన్' అని కూడా పిలుస్తారు. లోకనాయకుడు కమల్ హాసన్ తన సొంత బ్యానర్ 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' పై ఆర్. మహేంద్రన్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'అమరన్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత వీరు కలిసి చేస్తున్న రెండో సినిమా కావడంతో ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన మొదటి చిత్రం 'తాయ్ కిళవి' విడుదలకు ముందే శివకార్తికేయన్ ఆయన ప్రతిభను గుర్తించి ఈ భారీ అవకాశం ఇచ్చినట్లు సమాచారం.

# స్టార్‌గా ఎదగడం మామూలు విషయం కాదు

### నటి మృణాళ్ ఠాకూర్



సినిమా ఇండస్ట్రీలో బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి స్టార్‌గా ఎదగడం అంటే చిన్న విషయం కాదు. అందులోను ముఖ్యంగా హీరోయిన్ లకు.. ఎంత అందంగా ఉన్నప్పటికి స్టార్ డమ్ సంపాదించుకోవాలి అంటే తిప్పలు పడాల్సిందే. కొంత మందికి అదృష్టం బాగుండి అవకాశాలు వస్తాయి అందులో మృణాల్ ఠాకూర్ ఒకరు. తన అందం, అభినయంతో సౌత్ నార్త్ ప్రేక్షకులను మాయ చేస్తున్న ఈ ముద్దుగుమ్మ, ప్రస్తుతం ఆమె నటించిన లేటెస్ట్ మూవీ 'దో దీవానే షెహర్ మే' విడుదల సిద్ధంగా ఉంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మృణాల్ తన కెరీర్ తొలినాళ్లలో పడ్డ కష్టాలను పంచుకుంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంచి పాత్రల కోసం దర్శకుల వెంట పడటంలో ఏమాత్రం తప్పు లేదని మృణాల్ స్పష్టం చేశారు.. 'మనం ఒక పాత్ర కోసం ఎంత ఆకలితో ఉన్నామో తెలిస్తేనే దర్శకుల ఆలోచనా విధానం మారుతుంది' అని ఆమె అభిప్రాయపడ్డారు. తన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' అవకాశం కూడా అలానే వచ్చిందని ఆమె వెల్లడించారు. దర్శకుడు రవి ఉద్యావర్ తెరకెక్కించిన 'మామ్' సినిమా చూసి ఫిదా అయిపోయిన మృణాల్, నేరుగా ఆయన్ని కలిసి.. 'సర్, మనం సినిమా ఎప్పుడు చేస్తున్నాం?' అని అడిగేశారట. ఆమెలోని ఆ ధైర్యమే నేడు ఈ భారీ ప్రాజెక్టులో అవకాశం తెచ్చిపెట్టింది. గతాన్ని గుర్తుచేసుకుంటూ.. 'మొదట్లో నాకు పని ఎలా అడగాలో కూడా తెలియదు. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్య ధర్ గారినే నేను మొదటిసారి అవకాశం అడిగాను. ఒక అవుట్‌సైడర్‌గా నా ముఖం వాళ్లకు కనిపించేలా చేసుకోవడానికి 'సర్, నేను ఇక్కడే ఉన్నాను.. నన్ను ఒకసారి కాస్ట్ చేయండి' అని బతిమిలాడేదాన్ని' అంటూ మృణాల్ ఎమోషనల్ అయ్యారు. సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి ఆమె నటించిన ఈ రొమాంటిక్ డ్రామా ఫిబ్రవరి 20న థియేటర్లలోకి రానుంది. అరేంజ్డ్ మ్యారేజ్ నేపథ్యంలో సాగే ఈ కథ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మృణాల్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com